# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 10 జులై , 2025 | పేజీలు : 06


## ప్రజా సమస్యలపై చర్చించేందుకు కెసిఆర్ అసెంబ్లీకి రావాలి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** కెసిఆర్ ప్రతిపక్ష నాయకుడుగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చిం చాలని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ సూచించారు. బుధవారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు దోచుకుని తిని అధికారం కోల్పోయిన తర్వా త కెసిఆర్ ,కేటీఆర్, హరీష్ రావు ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దండుకున్నా రని గతంలో ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది మీరు కాదా అని ప్రశ్నించారు. జిల్లాలో ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా వివక్షత చూపారని,ఆంధ్రకు నీళ్లు ఇవ్వడానికి రోజా ఇంట్లో రొయ్యల పులుసు తిన్నది మీరు కాదా అనిఅధికారంలో ఉన్నప్పుడు ఇష్టం వచ్చినట్లు చేసి ఇప్పుడు నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ జూకిరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నాయకులు కత్తుల కోటి, గుమ్మల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్

### వీరిదంతా వ్యాపారమే

### పుస్తకాలు మొదలు యూనిఫామ్స్ వరకు అమ్మకాలు

### ప్రైవేట్ పాఠశాలల దందాపై పెదవి విప్పని విద్యాశాఖ అధికారులు



**ప్రభుత్వ నిబంధనలను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు బేఖాతర్ చేస్తున్నాయి. విద్య బోధనకు ఇష్టానుసారంగా ఫీజులు వసూళ్లు చేస్తున్నా యాజమాన్యాలు పాఠ్య పుస్తకాల మొదలు యూనిఫామ్స్ వరకు పాఠశాలల్లోనే అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందా జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రైవేట్ పాఠశాలల్లో యధేశ్చగా కొనసాగుతున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదు. ఇదేమని ప్రశ్నిస్తే పెదవి విప్పని పరిస్థితి. ఆయా విద్యార్థి సంఘాల నాయకులు స్వయంగా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్మకాలు జరుపుతుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అనంతరం అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించినా స్పందించిన దాఖలాలు లేవు.**

**ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి:** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా దాదాపు 425కు పైగా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల యాజమాన్యాలు సిండికేట్‌గా మారి ఇష్టానుసారంగా ప్రతి విద్యాసంవత్సరం ఫీజులు పెంచుకుంటు పోతున్నారు. ఇదేమని విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రశ్నిస్తే మెమే అతి తక్కువ ఫీజు తీసుకుంటున్నాము వేరే పాఠశాలకు వెళ్తే అక్కడ ఎక్కువ తీసుకుంట్నునారంటూ బూకాయిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఫీజు దోపిడిపై విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు గగ్గోలు పెడుతూ ప్రభుత్వం వీరి దోపిడిని అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఐనా ఫలితం లేదు. ఫీజు వసూళ్లకు తగ్గట్టుగా చదువులు చెబుతున్నారంటే అది కూడా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు వాపోతున్నారు. ఫీజు దోపిడి ద్వారా వచ్చిన ఆదాయం సరిపోదన్నట్టుగా యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్ చేస్తూ పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్‌ను కూడా అమ్మకాలు జరుపుతూ కోట్లు గడిస్తున్నారు. అనతికాలంలోనే అంతస్తుల మీద అంతస్తులు అందమైన భవనాలు కడుతూ పోతున్నారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థులు తమ పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫామ్స్ కొనాలని నిబంధనలు పెడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠ్యపుస్తకాలు అమ్మకాలు జరుపుతుండగా అంతోఇంతో గుర్తింపు ఉన్న పాఠశాలల యాజమానులు లాభాలను ఇతరులకు పోనివ్వకుండా విద్యార్థులు వేసుకునే యూనిఫామ్స్, ఫాఠ్యపుస్తకాలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటిలతో పాటు ఆయా మండల కేంద్రాల్లో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఈ దందా యధేశ్చగా సాగుతోంది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీబీగూడెం సమీపంలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో మొన్నటికి మొన్న యాజమాన్యం పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ అమ్మకాలు చేస్తుండగా విద్యార్థి సంఘ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మొదటిసారి పట్టుకోగా పుస్తకాలు, యూనిఫామ్స్ నిల్వ ఉ న్న గదిని విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు. మూడు రోజుల తర్వాత పుస్తకాలు, యూనిఫామ్స్ విద్యార్థులకు అమ్ముతుండగా మరోమారు విద్యార్థి సంఘ నాయకులు పట్టుకున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సాగిస్తున్న ప్రైవేట్ దందాపై విద్యాశాఖ అధికారులు పెదవి విప్పడం లేదు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్న పాఠశాలలపై ఏ చర్యలు తీసుకోకపోవడంపై ప్రశ్నించగా సమాధానం చెప్పడంలేదు. పాఠశాలల వసతులు, విద్యా బోధనను పట్టి ఫీజు వసూళ్లు చేయాల్సిన యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ వసూలు చేస్తున్నా పరిస్థితి. దీనిపై కూడా అధికారులు చూస్తూ పోతున్నారే తప్ప పట్టించుకోవడంలేదు. ఫీజు వసూళ్ల నుండి మొదలు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్న ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ముషంపల్లి పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మండలంలోని ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి కి ఇబ్బంది కలగకుండా తక్షణమే తాగునీటి వాటర్ ట్యాంకు కు కనెక్షన్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో తాగునీటికి ఇబ్బంది ఉందని తెలిసి కలెక్టర్ తాగునీటి సమస్యపై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఇన్చార్జి హెడ్మాస్టర్ సైదిరెడ్డి తగు నీటి సమస్యను జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ గతంలో ఉన్న మోటర్ పనిచేయడం లేదని, వేసవి సెలవుల్లో వాటర్ ట్యాప్ లు తీసుకెళ్లిపోయారని తెలుపగా, తక్షణమే మోటారుతో వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు.





## తప్పిదాలకు తావులేదు

### యాదాద్రి కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పాత రికార్డుల ఆధారంగానే క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తులు పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆయన బుధవారం మోటకొండూర్ తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి సమస్య పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. వచ్చిన ప్రతి దరఖాస్తు భూభారతిలో తప్పక నమోదు చేయాలన్నారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ నాగ దివ్య, డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మి , సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించకపోతే సీజ్ చేస్తాం

### జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వంకాయలపాటి జ్యోతిర్మయి హెచ్చరించారు. బుధవారం కోదాడలోని రెస్టారెంట్లు, హోటల్స్, కిరాణదుకాణాలు, పచ్చళ్ల షాపుల యాజమానులకు హెచ్చరించారు. హుజూర్‌నగర్ రోడ్డులోని లహరి హోటల్, మురళికృష్ణ దాబా తనిఖీలో ఫ్రీజ్‌లో కోల్డ్‌చాంబర్‌లో ఫుడ్ సేఫ్టి ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రత లేకపోవడం వల్ల ఈగలతో కూడ, రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచిన సుమారు 14వేల రూపాయల విలువగల చికెన్‌ఫ్రై, చికెన్ లెగ్ పిసెస్, చికెన్ గ్రేవి, చికెన్ పకోడా, క్యాట్ ఫిష్, మటన్‌కర్రి పలుమార్లు మరగించిన సుమారు 10 లీటర్ల వంటనూనెను హానికరమైన రంగుల్ని గుర్తించి యాజమానిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నిల్వ ఉన్న ఆహార పదార్థాలను ధ్వంసం చేయించారు. మరికొన్ని హోటళ్లలో పరిశుభ్రత లేకపోవడం, వెలుతూరు లేకపోవడం గుర్తించారు. అనుమానిక ఆహార పదార్థాల శాంపిళ్లను హైద్రాబాద్ ల్యాబ్‌కు పంపించారు. ఎఫ్ఎస్ఎస్ చట్టం ప్రకారం 2006 ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేశారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చట్ట ప్రకారం జైలుశిక్ష, జరిమాన భారీగా ఉంటుందని హెచ్చరించారు. ఆమె వెంట ఫుడ్ సేఫ్టి అధికారులు పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు మండలంలోని అమ్మనబోలులో కానుగుల చంద్రమ్మ అకాల మరణానికి చింతిస్తూ, ఆలేరు సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుమారుడు కానుగుల సత్యనారాయణను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బీస బిక్షపతి, యూత్ అధ్యక్షుడు రేగొండ రాంబాబు, మాజీ వార్డ్ మెంబెర్ కోరుటూరి అంజనేయులు, గొర్ల రాజు, కొల కృష్ణ, నర్సింహులు, రంగు మహేష్, వంగ రమేష్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి



**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : అర్హులందరికీ ప్రభుత్వ పథకాల అమలు చేయాలని బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫక్కీర్ రాజేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇంద్రమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇవ్వాలని తహసిల్దార్ శ్రీనివాస్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒకరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు, సాయికుమార్, ప్రవీణ్ రెడ్డి, ఎల్లా గౌడ్, గణేష్, మోహన్, డాక్టర్ పాండు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిఒ282ను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎనగల రాజప్ప, వడ్లకొండ భారతమ్మ, పల్లపు మల్లేష్, తుమ్మల జ్యోతి, దార్ల మమత, ఇండ్ల చిట్టి, మెట్ల రాజు కూర రాములు, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



# పేదలకు సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : రేషన్ కార్డు కలిగిన ప్రతి పేదవారికి సన్న బియ్యం పంపిణీ చేయడం దేశంలో ప్రథమమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. పోచంపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఆయన బుధవారం పర్యటించి హెచ్‌ఎండిఏ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, సిఆర్ఆర్, ఎస్‌సిపి నిధులతో మంజూరైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. దేష్ ముఖిలో రూ.50 లక్షలతో సిసి రోడ్డుకు, పిలాయిపల్లిలో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ రూ 10లక్షలతో, ఎస్సీ ఎస్డీఫ్ రూ.25 లక్షలతో, ఎస్సీ కమ్యూనిటి హాల్ రూ.5 లక్షలతో, బిసి కమ్యూనిటి హాల్ రూ.7.5 లక్షలతో, హెచ్‌ఎండీఏ రూ.65 లక్షలతో మొత్తం రూ.1 కోటి 12.5 లక్షలతో, జగత్పల్లిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ రూ.10లక్షలతో, ఎస్సీ ఎస్డీఫ్ రూ.10లక్షలతో, హెచ్‌ఎండీఏ రూ.40లక్షలతో మొత్తం రూ.60 లక్షలతో, పెద్దగూడెం గ్రామంలో పర్యటించి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ రూ.10లక్షలతో, ఎస్సీ ఎస్డీఫ్ రూ.5 లక్షలతో,



గౌడ్ కమ్యూనిటి హాల్‌కు రూ.4 లక్షలతో, హెచ్ఎండీఏ రూ.45 లక్షలతో, ఆర్డబ్ల్యూఎస్ రూ.2.40 లక్షలతో మొత్తం రూ.66.40 లక్షలతో, పోచంపల్లి పట్టణం 5వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధులతో పార్కు నిర్మాణానికి రూ.70లక్షలతో వంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అనంతరం వనహోత్సవంలో పాల్గొని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ భాస్కరరావు, ఆర్డిఓ శేఖర్ రెడ్డి, తహసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, ఎండిఓ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, హెచ్‌ఎండిఏ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల ధర్నా




**ప్రజాపక్షం/చౌటుప్పల్** : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ వ్యతిరేక విధానాలకు విరుద్ధంగా కేంద్ర విద్యుత్ కమిటీ పిలుపుమేరకు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చౌటుప్పల్ డివిజన్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో డివిజనల్ ఇంజనీర్ డిఎస్ మల్లికార్జున మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులందరూ ఏకమై పోరాటం చేయాలని ప్రైవేటు సంస్థలు విద్యుత్ సంస్థల నిర్వహణ చేయడం సాధ్యం కాని పని అని ఒరిస్సాలో విద్యుత్ సంస్థలు ప్రైవేటీకరణ చేసినప్పుడు జరిగిన పరిణామాలు అందరికీ తెలుసన్నారు. అందుకోసం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులందరూ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో 1104 యూనియన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి, ఇంజనీర్స్ అసోసియేషన్ తరపున బోయ మల్లేష్, జే.నరసింహ, 327 యూనియన్ తరపున విజయ్ కుమార్ నిర్వహణ చేశారు. ఈ కార్యక్రమంలో పి.తిరుమలయ్య మీర్జా షకీల్ బేగ్, సురేందర్ రెడ్డి అశోక్ అక్బర్ సంతోష్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్, యస్.సత్యనారాయణ, మిస్బావుద్దిన్, మల్లేష్, వెంకటేష్, నరసింహ, శ్రీనివాస్, జాంగిర్, సత్తిరెడ్డి, వెంకటాచారి, రాములు, రామాంజనేయులు, పి.విశాల్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అనిత, విజయ పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు

**ప్రజాపక్షం/భువనగిరి** : విద్యార్థి దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో) ఎం.కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం భువనగిరిలోని జీనియస్ పాఠశాలలో జరిగిన ఇన్వెస్ట్ చర్ సెర్మని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా సేవ చేయాలని అన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మా పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులతో పాటు విద్యను అందిస్తూ అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కార్యక్రమం అనంతరం పాఠ




శాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి డైరెక్టర్ తోట శ్రీధర్ ముఖ్య అతిథి (ఆర్డిఓ) ఎం.కృష్ణారెడ్డి విశిష్ట అతిథి మందడి ఉపేందర్ రెడ్డిను శాలువాతో సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తోట శ్రీధర్, ప్రిన్సిపల్ బి.స్వర్ణలత, వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఏవోజి రవి, పిఈటిలు కే.శ్రీకాంత్, కే.కృష్ణకుమార్, రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని మహిళ మృతి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టాలు దాటుతున్న సమయంలో గూడ్స్ రైలు ఢీకొన్న సంఘటనలో గుర్తు తెలియని మహిళ(45) మృతిచెందిన సంఘటన మిర్యాలగూడలోని రైల్వేస్టేషన్‌లో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ బి.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కుడానికి రైల్వే యార్డు నుంచి రెండో ప్లాట్‌ఫామ్‌కు వెళ్లేందుకు మహిళ పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలు బ్లూజాకెట్, లైట్ ఆరెంజ్ కలర్ శారీ ధరించి తెలుపురంగు వర్ణం, ఎత్తు 5.4 ఉందన్నారు. వివరాలు తెలిసిన వివరాలు సమాచారం అందించాలన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.





## హుండీలో నగదు చోరీ

**ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు):** కాటమయ్య దేవాలయంలోని హుండిలో నగదు చోరీ ఐన సంఘటన మంగళవారం రాత్రి చిలుకూరు మండలంలో చోటు చేసుకుంది. ఆలయ కమిటి తెలిపిన వివరాలప్రకారం చిలుకూరులోని పాత చిలుకూరు కాటమయ్య దేవాలయంలో మంగళవారం రాత్రి దొంగలు గడ్డపారతో హుండిని పగులగొట్టి అందులోని నగదును అపహరించారు. ఈ దేవాలయంలో గౌడ కులస్తులు నూతనంగా కాటమయ్య ప్రతిమను ప్రతిష్ఠించారు. హుండిని ధ్వంసం చేసేందుకు వినియోగించిన గడ్డపారను సమీప పొలంలో విసిరేసి వెళ్లారు. ఆలయ కమిటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురభి రాంబాబు తెలిపారు.

## రోడ్డును వెంటనే ప్రారంభించాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తుంగతుర్తి మండల కేంద్రానికి గత ప్రభుత్వంలో రూ.3.50 లక్షలతో గత ఎమ్మెల్యే గాదరి కిషోర్ రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసే విధంగా పని మంజూరు చేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని, తదానంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు పనులు ప్రారంభించకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారని బిఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని రమేష్ లు అన్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులను ఈ ప్రభుత్వం ఎందుకు చేయదని ప్రశ్నించారు. ప్రభుత్వం దృష్టికి తేవాలనే ఉద్దేశ్యంతో బుధవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రోడ్డుపై పొర్లుతూ దండాలు పెడుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కడారి దాసు, గుడిపాటి వీరయ్య, గాజుల యాదగిరి, నాగయ్య, వీరోజి, రాములునాయక్, మల్లెపాక రాములు, సోమేష్, రవికుమార్, వెంకన్న, మల్లేష్ , అశోక్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

## బిసి పొలిటికల్ జెఎసి కన్వీనర్‌గా మొగిలయ్య నియామకం



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : చౌటుప్పల్ మండల మరియు మున్సిపల్ బిసి పొలిటికల్ జేఏసిగా తగండ పల్లి గ్రామానికి చెందిన గట్టు మొగిలియ్యను నియమిస్తు బుధవారం ఆ సంఘం రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సిద్ధగొని హరి శంకర్ గౌడ్ నియామక పత్రాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మొగిలయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహరించిన బిసి నాయకులకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జేఏసి కోస్డినేషన్ చైర్మన్ సుధగాని హరి శంకర్ గౌడ్, రాష్ట్ర సమన్వయకర్త బంధారపు నరసయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు జట్ట కృష్ణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే బిసిలను చైతన్య పరిచి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు కలిసి కట్టుగా కష్టపడి పని చేసి బిసి రాజ్యాధికార దిశగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



## శాంతి భద్రతలకు విఘాతం కలగొద్దు

**ప్రజాపక్షం/డిండి:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు.బుధవారం డిండి పోలీస్ స్టేషన్ ను ఏఎస్పీ మౌనిక తనిఖీ చేశారు.స్టేషన్ పరిసరాలు, రికార్డులు పరిశీలించారు.పెండింగ్ ఫైళ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.సిబ్బంది యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పలు సూచనలు చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సీఐ బీసన్న,ఎస్సై రాజు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి




**ప్రజాపక్షం/ నాంపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను భాగంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి తమకు న్యాయం చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అట్లూరి శాంత కుమారి లో కోరారు. బుధవారం ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి రాజు, ఏఐటీయూసీ నాయకులు యాదమ్మ, స్వరాజ్యం,ఇందిరా,స్వప్న, కవిత, ప్రసన్న, సునీత, సరస్వతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు గురు పౌర్ణమి వేడుకలు

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో నేడు గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఆలయ అర్చకులు రాధా చార్యులు,రామాంజనేయాచార్యులు తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం నుండి విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణంతో పాటు ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆదిశంకరాచార్య ఆదిగురువు వైష్ణవ మత విశిష్టార్వైత గీతాచార్యులు శ్రీకృష్ణుని ప్రబోదములపై ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రవచనములతో పాటు ఆచార్య సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

## మహిళా శక్తి సంబరాలు

**ప్రజాపక్షం/తుర్కపల్లి** :ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా బుధవారం తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామ సమాఖ్యలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఆర్‌డి ఆధ్వర్యంలో త్రిపుర రాష్ట్రం నుండి వచ్చిన బ్యాంకు మేనేజర్‌ల సమూహము ఎస్‌ఎక్‌జి సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ వసంత సేన, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జంగారెడ్డి, డిపిఎంలు రవీందర్, ప్రభాకర్, జిల్లా ఏపీఎం మల్లేశం, మండల ఏపియం యాదగిరి పాల్గొన్నారు.

# పేగుబంధాన్ని తెంపేస్తున్న.. ఆర్థిక కష్టాలు...



**ప్రజాపక్షం/ హాలియా:** కాటికి కాలు చాచిన వయస్సులో ఆదరించేవారు కరువై... కడుపునిండా తిండి లేక జీవితం బరువై... కూడు గూడు లేక... చిన్న చెట్టే ఆశ్రయంగా చేసుకొని ఎనిమిది పదుల వయసులో అష్ట కష్టాలు పడుతున్న ఆ తల్లిని... చూసిన ప్రతి ఒక్కరు కన్నీటి చుక్కను రాల్చడం తప్ప చేసేది లేకపోవడంతో విధిలేక ఆ తల్లిని ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించిన తీరు పలువురి మనసును కలచివేసిన సంఘటన ఒకటి హాలియాలో జరిగింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి హాలియాలోని 11వ వార్డుకు చెందిన దంత్తోజు లక్ష్మమ్మ (78) గత కొన్నాళ్లుగా ఆదరించే వారు లేక అనాథగా మారి ఒక చెట్టును ఆశ్రయంగా చేసుకొని దాని కింద జీవిస్తుంది. లక్ష్మమ్మ కు ఇద్దరు బిడ్డలు, ఒక కుమారుడు ఉన్నారు. లక్ష్మమ్మ భర్త, కుమారుడు ఇద్దరు కూడా మృతి చెందడంతో కొన్నాళ్లపాటు తన కూతుర్ల వద్ద కాలం వెళ్లదీసింది. ఈ క్రమంలో ఒక కూతురు భర్త చనిపోవడంతో ఆమె పరిస్థితి కూడా దీనంగానే మారింది. మరో కూతురు ఆర్థిక లేమితో ఇబ్బంది పడుతూ కుటుంబాన్ని వెళ్ళదీస్తుంది. ఈ క్రమంలో లక్ష్మమ్మ తన కూతురు పడుతున్న ఇబ్బందులను గుర్తించి తను వారికి భారం కాకూడదని నిర్ణయించుకుంది. అయితే ఎక్కడ నివాసం ఉండే పరిస్థితి లేకపోవడంతో 11వ వార్డులోనే ఒక చెట్టు క్రింద గత పది రోజులుగా ఉంటుంది. ఈ సమయంలో ఆ వృద్ధురాలు పడుతున్న ఇబ్బందులను చూసిన స్థానికులు ఎవరికి తోచిన విధంగా వారు ఆమెకు ఆహారం అందించేవారు. ఆమె పరిస్థితిని కొందరు గుర్తించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి తీసుకువెళ్లారు.దీనికి స్పందించిన ఆమె జిల్లా ) శిశు సంక్షేమ అధికారులకు వివరాలు తెలిపి ఆమెను వృద్ధాశ్రమంలో కి పంపించేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. దీనికి స్పందించిన జిల్లా ) శిశుసంక్షేమ అధికారి కృష్ణవేణి హాలియా అంగన్వాడి సిబ్బందికి వివరాలు తెలిపింది. దీంతో వారు బుధవారం లక్ష్మమ్మ నివసిస్తున్న ప్రాంతానికి వెళ్లి ఆమె పరిస్థితి ని తెలుసుకొని దేవరకొండలో ప్రభుత్వం నిర్వహిస్తున్న వృద్ధాశ్రానికి తరలించారు.తమ కళ్ళముందే తమకు జన్మనిచ్చిన తల్లి అలా అనాథగా వెళ్లడం ఆ కూతుళ్ళకు తీరని ఆవేదన మిగిల్చింది.

# నేడు బుద్ధవనంలో ధర్మచక్ర పరివర్తన దినోత్సవం



**ప్రజాపక్షం/నందికొండ:** అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లోని బుద్ధ వనంలో నేడు ధర్మ చక్ర పరివర్తన దినోత్సవ వేడుకలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు.ధర్మ చక్ర పరివర్తన అనేది బౌద్ధమతంలో ఒక ముఖ్యమైన భావన, ఇది గౌతమ బుద్ధుడు తన మొదటి బోధనను చేసిన సంఘటనను సూచిస్తూ బుద్ధుని నాలుగు గొప్ప సత్యాలను వివరిస్తుంది.ధర్మ చక్రం అనేది బౌద్ధమతంలో ఒక ముఖ్యమైన చిహ్నం, ఇది బుద్ధుని బోధనలను తెలియజేస్తుంది. ధర్మ చక్ర పరివర్తన అంటే బుద్ధుడు తన బోధనలను ప్రారంభించి తన మొదటి బోధనను సారనాథ్‌లోని జింకల వనంలో తన శిష్యులకు ఇచ్చాడు, ఇది ధర్మ చAక్ర పరివర్తనగా పరిగణించబడుతుంది బౌద్ధులు ఈ సంఘటనను ఒక ముఖ్యమైన మైలురాయిగా పరిగణిస్తారు. బుద్ధవనం లో ఈ వేడుకను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి మహాబోధి బుద్ధ విహార బౌద్ధ బిక్షువులుతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. నందికొండ మున్సిపాలిటీ ప్రజలు, బౌద్ధాభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుద్ధవనం నిర్వాహకులు కోరారు.

# 14న చేయూత పెన్షన్‌దారుల జిల్లా సదస్సు

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు రూ 6000 కు అలాగే అన్ని రకాల పెన్షన్లు 4000 పెంచాలనిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు.కేంద్రం అంబేద్కర్ భవన్ లో విహెచ్‌పిఎఫ్,ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల జిల్లా సదస్సు వెంకన్న యాదవ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ " కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీల మీద హామీలు ఇచ్చి తీరా అధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని అన్నారు.అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ 6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు.ముఖ్య మంత్రి పదవి బోగం అనుభవిస్తున్నాడే తప్ప పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు.పెన్షన్ లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని అన్నారు.పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14 న నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ,ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, మేడి శంకర్, కొమిరె స్వామి, మాచర్ల సుదర్శన్, కురుపాటి కమలమ్మ, బొజ్జ చిన్న, వంగూరి ప్రసాద్, మాడుపు శ్రీను,ఈ పరమేష్ మదన్ నాయక్ ఎస్.కె ఖలీమ్ సైదులు మహిళా నాయకురాలు మణెమ్మ వాసుదేవ్ నక్క సైదులు జల్ల వెంకటేశ్వర్లు వి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## సాగర్‌లో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలు తనిఖీ

**ప్రజాపక్షం/నందికొండ:** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ పవర్ ఆదేశాల మేరకు స్థానిక సీఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరోఇన్‌స్పెక్టర్, నేషనల్ హైవే అథారిటీ ఇంజనీర్లు ముఖ్య హైవే కాంట్రాక్టర్లతో కలిసి సంయుక్తంగా నాగార్జునసాగర్ లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిఐ శ్రీను నాయక్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ లో ఎక్కువగా దయ్యాలగండి సమీపంలోని మూల మలుపు వద్ద రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరగడంతో ఆ ప్రాంతంతో పాటు ముత్యాలమ్మ గుడి మూలమలుపు, అదేవిధంగా బుద్దవనం వద్ద ఉన్న మూలమలుపును పరిశీలించామని ఈ ప్రాంతంతోపాటు మరికొన్ని ప్రమాదాలు జరిగే ప్రదేశాలను కూడా పరిశీలించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రమాదాలు జరగకుండా తగ్గించడానికినివారణ చర్యల్లో భాగంగా ఈ తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు.

## మిగిలిన భూముల సర్వేకు వినతి



**ప్రజాపక్షం / తిరుమలగిరి సాగర్:** తిరుమలగిరి మండలంలోనిపైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా మిగిలిన భూములు సర్వే చేయాలని యువజన కాంగ్రెస్ నాగార్జున సాగర్ నియోజకవర్గం నాయకులు మేరావత్ మునినాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కు బుధవారం వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ లో భూ సర్వే లు చేసేటప్పుడు రైతులు వలస వెళ్లడం ద్వారా అందుబాటులో లేరని సబ్ కలెక్టర్ వివరించారు. దానికి సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సర్వే చేపిస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పాండు నాయక్, నత్యా నాయక్, రంగా ప్రభ, దస్రు నాయక్, భీమా,బాలు,హనుమంతు, దత్తా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి తోడ్పాటు

ప్రజాపక్షం/వేములపల్లి: మండలంలోని టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వం నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు టీఎస్ యుటిఎఫ్ ను చక్కగా ఆదరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు మండలంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసే విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు విద్యా వ్యవస్థని కాపాడాల్సిందిగా విద్య శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ మాలోతు నాగేష్ నాయక్ మార్గదర్శకులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బూరుగు రమేష్ సీనియర్ నాయకులు శ్రీ గుర్రం విజయభాస్కర్ రెడ్డి మండల మహిళా ఉపాధ్యక్షురాలు జి యాదమ్మ మహిళా కార్యకర్తలు వీరలక్ష్మి హరిత ఎం రమాదేవి కట్టబోయిన వెంకన్న మాడుగుల సుమన్ కోదాడ సైదులు డి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : మండలంలోని గోవింద్ తండా గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం రోజున ధీరావత్ రాజేష్ నాయక్ సహకారంతో ఆర్‌విఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ తండాలో సేవ చేయడంలో ముందు ఉంటానని ఆయన అన్నారు క్యాంపు నిర్వహించిన హాస్పిటల్స్ సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్, లక్ష్మణ నాయక్, మోతిరాం నాయక్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గురుపౌర్ణమి వేడుకలు

**ప్రజాపక్షం/చింతపల్లి** : గురుపౌర్ణము వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో కొలువైన సాయి సన్నిధిలో నేడు పలు విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ తెలిపారు. ఉదయం తొమ్మిదిన్నరకు చింతపల్లి క్రాస్ రోడ్ నుండి సాయిసన్నిధి వరకు సాయిభక్తలెండి భగీచా యాత్ర, భక్తులచే పూలబుట్టలతో శోభా యాత్ర నిర్వహించబడుతుందన్నారు. మధ్యాహ్నం ఒకటి గంటల నుండి బాబాకి కోటి పుష్పయాగం, రాత్రి ఏడున్నరకు ఆలయంలో సాయినాథుని పల్లకీ సేవ కార్యక్రమాలు హిందూధర్మం, భక్తి టివిలలో ప్రత్యక్ష ప్రసారం జరుగుతాయని ధనుంజయ భక్తులకు తెలిపారు. భక్తులు గురుపౌర్ణమి వేడుకలలో పా ల్గొని బాబా ఆశిస్సులు పొందాలని ధనుంజయ కోరారు.

## మామిడి సంపతయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి



**ప్రజాపక్షం/మోత్కూర్** : దత్తప్పగూడెం పూర్వ విఆర్ఏ & ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లో హెల్పర్‌గా పని చేస్తూ ఆకస్మికంగా మృత్తి చెందిన సంపతయ్య కుటుంబానికి సంతాపం తెలుపుతూ, ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని పూర్వ విఆర్ఏ రాష్ట్ర కన్వీనర్ దాసరి వీరన్న అన్నారు. వారి అంత్యక్రియలలో జిల్లా నాయకులు బాలస్వామి, దొంతి యాదగిరి, వెండి నర్సింహా, ఆర్.కిష్టయ్య, అండాలు, జి.మత్స్యగిరి పాల్గొన్నా

## రైతులందరు ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలి

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** రైతులందరూ ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలని చిమిర్యాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మట్టపల్లి మహేష్ తెలిపారు. బుధవారం దొరకుంట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు రైతులకు పార్మర్ రిజిస్టర్ నమోదు చేశారు. ఈ ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్యతో పాటు పిఎం కిసాన్, పంటల బీమా, సబ్సీడీ పథకాలు తదితర పథకాలు పొందవచ్చని సూచించారు.పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పాలకి సురేష్, లింగయ్య, సతీష్, రైతులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాలు పంపిణీ

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు లయన్స్‌క్లబ్ సూర్యాపేట ప్రెసిడెంట్ మిర్యాల సుధాకర్ అన్నారు. బుధవారం రాజీవ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు లయన్ చార్టర్ ఎంజిఎఫ్ ఓరుగంటి సోమన్న సహకారంతో చిన్నారులకు నోట్ పుస్తకాలు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా తమ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిలందరికి తమ వంతు సహాయం చేస్తామని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండా లక్ష్మయ్య, కోశాధికారి పాపం అనంతరావు, మిర్యాల వెంకటేశ్వర్లు, బందు వీరయ్య, స్కూల్ హెడ్ మాస్టర్ రూపకళ, ఉపాధ్యాయులు వల్లెం శేఖర్, రమేష్, కమల పాల్గొన్నారు.



## ఆసుపత్రులలో లింగ నిర్ధారణ, అబార్షన్లు చేయడం దారుణం



**ప్రజాపక్షం/భువనగిరి:** ప్రైవేట్ ఆసుపత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చేయడం దారుణం అని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఇటీవల ప్రైవేట్ ఆస్పత్రిలో లింగ నిర్ధారణ అబార్షన్లు చేసిన ఘటనలో నేరస్తులను వెంటనే విడుదల చేసినందుకు నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిందితులకు వెంటనే శిక్షపడేలా చెయ్యాలని చెప్పారు. ఇలాంటి సంఘటనలు పట్టణంలో మళ్లీ జరగకుండా చూడాలని నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. నిందితులను కొంత మంది కాంగ్రెస్ నాయకులు, భువనగిరి శాసనసభ్యులు కాపాడడం జరిగిందని ఆరోపించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డినీ కలిసి ప్రైవేటు ఆసుపత్రులలో లింగ నిర్ధారణ, అబార్షన్లు చేయడం జరుగుతుంది కావున ఆసుపత్రులను కలెక్టర్, మీరు డిహెచ్ఎంఓ అధికారులు పరిశీలించి అలాంటి ఆసుపత్రులపై తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీలు అతికిం లక్ష్మీనారాయణ గౌడ్, సూరపల్లి రమేష్, మాజీ జెడ్పిటిసి, సందెల సుధాకర్, నాయకులు ఇట్టబోయిన గోపాల్, కుశంగల రాజు, బర్రె రమేష్,తాడూరు బిక్షపతి, వినోద్, పవన్, పండు సైదులు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పరిశుభ్రతను జీవనశైలిగా అలవర్చుకోవాలి




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** పరిశుభ్రత అనేది తాత్కలిక చర్యకాదని, ప్రజలు దానిని జీవనశైలిగా మార్చుకోవాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక 34వ వార్డులో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షకాల ముందు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూసుకోవాలని, దోమలు వృద్ధి చెందే పరిస్థితులకు తావివ్వకుండా చూసుకోవాలన్నారు. తాగునీటి ట్యాంకులు శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను వర్గీకరించి తడి, పోడి చెత్తగా వేరుచేసి ఇళ్ల ముందుకు వచ్చే మున్సిపల్ వహనాలకు అందించాలని కోరారు. పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని, శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎవరు నివసించకూండా ఖాళీ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సత్యారావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎఇ తిరుమల్లయ్య, వార్డు ఆఫీసర్ స్వేచ్ఛ, టిఎంసి శ్వేత, ఇంజనీర్ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన ఆదిత్య విద్యార్థులు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** 2024/25 సంవత్సరంలో నిర్వహించిన ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ టెస్ట్‌లో ఆదిత్య విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన పాఠశాలలో అభినందించి మెడల్స్, సర్టిఫికెట్స్ అందించి సత్కరించి మాట్లాడారు. ఇండియన్ టాలెంట్ ఇంటర్నేషనల్ మాథ్స్ ఒలంపియాడ్‌లో వి.జేత్ర రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు సాధించి రూ.1000 స్కాలర్‌షిప్, ఎం.జశ్వన్‌తేజ్ సైన్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయిలో 20వ ర్యాంకు సాధించి ఎక్సలెన్స్ అవార్డు, బి.వెంకట్ సాయి మాథ్స్ ఒలంపియాడ్‌లో 22వ ర్యాంకు సాధించి ఎక్సలెన్స్ అవార్డును పొందారన్నారు. అదే విధంగా ఎక్జామ్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్ బెస్ట్ టీచర్ అవార్డు, ప్రిన్సిపాల్ బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును, పాఠశాలకు గోల్డెన్ స్కూల్ అవార్డు వచ్చిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : సకాలంలో వర్షాలు రావాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాతావరణాన్ని కాపాడాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. పోచంపల్లి మున్సిపాలిటీలోని మహమ్మాయి కాలనీలో ఆయన ప్రాథమిక పాఠశాల దగ్గర రూ.70.00 లక్షల నిధులతో పార్క్ నిర్మాణమునకు శంకుస్థాపన చేసి అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రాంనగర్ కాలనీలో గల ఆర్టీసీ పాత బస్టాండ్ సమీపంలో మొక్కలు నాటి ప్రతి ఒక్కరు మొక్కలు నాటారు. జిల్లా అదనపు కలెక్టర్, ప్రత్యేక అధికారి ఎన్.భాస్కర్ రావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ డి.అంజన్ రెడ్డి, డిఎఫ్ఓ పద్మజా రాణి. పబ్లిక్ హెల్త్ డిఈ మనోహర పాల్గొన్నారు.





## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మోత్కూర్** : మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఇటీవల మరణించిన నాగపూరి కృష్ణ కుటుంబానికి మదర్ డైరీ డైరెక్టర్ లక్ష్మి నరసింహ రెడ్డి బుధవారం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోతె విజయ్ రెడ్డి, బండ వెంకట్ రెడ్డి, మోతె రాధాకిషన్, చింత సోమక్క, మట్ట గజ్జి గంగమ్మ పాల్గొన్నారు.



## అఖిల భారత గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా చంద్రశేఖర్ గౌడ్

**ప్రజాపక్షం/చండూరు:** అఖిల భారత గౌడ సంఘం చండూరు మండల అధ్యక్షుడుగా పుల్లెంల గ్రామానికి చెందిన వడ్డేగాని చంద్రశేఖర్ గౌడ్ నియామకం అయ్యారు. అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కూరేళ్ళ వేములయ్య గౌడ్ చేతుల మీదుగా నల్లగొండ జిల్లా చండూరు మండలం అధ్యక్షుడుగా వడ్డేగాని చంద్రశేఖర్ గౌడ్‌ని నియమించి నియామక పత్రంను అందజేశారు.ఈ సందర్భంగా వేములయ్య గౌడ్ మాట్లాడుతూ రాబోవు కాలంలో గౌడ సామాజిక వర్గానికి , గౌత కార్మికులకు ,గౌడ యువతను విద్యావంతులుగా తీర్చిదిద్దే విధంగా ప్రొత్సహిస్తూ వారికి సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి చంద్రశేఖర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి చౌట బాలరాజు గౌడ్ , రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అయిలి మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిర మహిళ శక్తి సంబురాలు జూలై 9 నుంచి 11వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో జిల్లా సమాచార పౌర సంబందాల అధికారి పర్యవేక్షణలో జిల్లాలోని 23 మండలాల్లోని ప్రతి గ్రామంలో మహిళ శక్తిపైన అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక గ్రూప్‌కు చెందిన ప్రతి ఒక్కరు తాము ఎంపిక చేసుకున్న యూనిట్‌తో ఉపాధి అవకాశాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసమే ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, గంట భిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, ఉపేందర్, నాగలక్ష్మి , మంజుల, సిరిపంగి రాధ, మల్లమ్మ, హేమలత పాల్గొన్నారు.

## ఎల్ఐసి ప్రైవేటీకరణ యోచనను విరమించుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** భారతీయ జీవిత బీమా సంస్థ ప్రైవేటీకరణ యోచనను విరమించుకొని ఎల్ఐసిని కార్పోరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం దారాదత్తంగా అప్పగించే విధానాన్ని విరమించుకోవాలని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎల్ఐసి కార్యాలయం వద్ద ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్. మోహన్‌సింగ్, డి.ప్రభాకర్, కోశాధికారి నరేష్‌కుమార్, సహాయ కార్యదర్శి మచ్చ సంజీవయ్య, చాందాపాషా, ఎల్లేష్‌కుమార్, శంకర్, ఎల్ఐసి ఏజెన్సీ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా నాయకులు చిల్లంచర్ల కృష్ణయ్య, బోళ్ల వెంకటరెడ్డి, సారెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# విజయవంతంగా సార్వత్రిక సమ్మె



**ప్రజాపక్షం/మునగాల:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బుధవారం దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా మండల కేంద్రంలో సిఐటియు, సిపిఐ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఆశా వర్కర్లు, మద్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాల నాయకులు పందిరి నాగిరెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం, రాఘవరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, స్టాలిన్‌రెడ్డి, షేక్ సైదా, మైసయ్య, దస్తగిరి, నాగరాజు, వాణి, భాగ్యలత, మంగమ్మ, ఖాజాబీ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** దేశ వ్యాప్తంగా జరుపతలపెట్టిన సమ్మెలో బాగంగా సిపిఐఎం, సిఐటియు ఆధ్వర్యంలో మోటకొండూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ శ్రేణులు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు, సిఐటియు మండల కన్వీనర్ వడ్డెబోయిన మహేందర్, జిల్లా నాయకులు బందెల పోచయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పరమేశ్వర్, కార్మికులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేస్తున్నట్లు ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ, సిపిఐఎంఎల్ (న్యూ డెమక్రసి) ఐఎప్‌టియు నాయకులు సిరబోయిన కోమురయ్యలు అన్నారు. వారు బుధవారం మోటకొండూరు మండల కేంద్రంలో ఏఐటియుసి, సిపిఐ పార్టీ, సిపిఐ ఎంఎల్, ఐఎప్టియుల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి మాణిక్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీరకాయల మల్లేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, ఎఐటియుసి మండల అధ్యక్షులు మల్లేశం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మికుల సమ్మెలో భాగంగా బుధవారం నల్లగొండ జిల్లా జిల్లా కేందంలోని ఎల్ఐసి బ్రాంచ్ 1,2 కార్యాలయాల వద్ద లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు విధులను బహిష్కరించి ఒకరోజు సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా బ్రాంచ్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు వెంకన్న, పోలే లింగయ్య, వేముల కృష్ణయ్య, వేముల శ్రీనులు మాట్లాడుతూ ఎల్ఐసి ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్



చేశారు. ఈ సమ్మెకు సంఘీభావంగా ఎల్ఐసి విశ్రాంత ఉద్యోగులు ఏ. నర్సిరెడ్డి, రామాచారి,స్వాతి, మీనయ్య, స్వామి, నలపరాజు సైదులు, దారం వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, యరుకల యాదగిరి, పల్లపు లింగయ్య, డి. అంజయ్య, ఎల్.శ్రీనివాస్, ఎల్ .రామకృష్ణ, ఎం.రామకృష్ణ, సందీప్, ఓరుగంటి నర్సింహ, ఐ.లక్ష్మీనారా యణ, కే. వెంకటయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండల కేంద్రంలో ఏఐటీయూసి ఏఐకేఎస్ శ్రీ భవాని బిల్డింగ్ తాపే సెంట్రింగ్ వడ్డెర వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో వడ్డె గాని సైదులు రమణ బిక్షం ప్రణీత్ రెడ్డి మొండి కత్తి బిక్షం, పొట్ల శీను పెదమాం ప్రవీణ్ పల్లె సైదులు పుట్టల సైదులు కోడి రెక్క వెంకన్న ఆశా వర్కర్ల యూనియన్ సభ్యులు పుట్టల విఘ్నేశ్వరి రాధిక బొంగర్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఉండవెల్లి:** వామపక్షాల పిలుపుమేరకు భారత్ బంద్ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగిసింది. బుధవారం అల్లంపూరు తాలూకా సిపిఐ కార్యదర్శి పెద్దబాబు ఆధ్వర్యంలో నిరసనతో సార్వత్రిక సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ కార్మిక వ్యతిరేక నినాదాలను నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి పరుశురాముడు, చిన్న మౌలాలి, రఫీ రమణ, రవికుమార్, సుందరాజు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ :** మర్రిగూడ మండల కేంద్రంలో దేశవ్యాప్త సమ్మెను ఏఐటీయూసీ,సిఐటియు, ఏఐకె ఎస్, బికెఎంయు గీతాపనివారల సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెను నిర్వహించడం జరిగింది.ఈదుల బిక్షం రెడ్డి రెడ్డి,సిఐటియు జిల్లా సహకార దర్శి ఏర్పుల యాదయ్య,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్, ఎరుకల నిరంజన్ జక్కల అంజయ్య అంగన్వాడి మండల కార్యదర్శి రమాదేవి, ఆశా వర్కర్ మట్టం భాగ్యమ్మ జంపాల వసంత,పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నందికొండ:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో బుధవారం ఏఐటియుసి,సిఐటియు,ఇతర కార్మిక యూనియన్ల ఆధ్వర్యంలో కేంద్రం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాను ఖండిస్తూ ఎర్రజెండాలతో హిల్ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుజ్జుల కొండలు, కెవిపిఎస్ నాగార్జున,గోవిందు, వెంకట్ రెడ్డి, రామ్ సాయి, శ్యాము నాగమణి దేవయ్య, వసుకుల కాశయ్య, వెంకటరమణ, ఇబ్రహీం యాదయ్య ఖలీల్ గురు భాస్కర్ రెహమాన్ మురళి శివ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నల్లగొండ పట్టణంలో బిఆర్‌టియు,టిఏటియు ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ నల్లగొండ పట్టణంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు నలగొండ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డి,టిఏటియు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కలగోని యాదగిరి గౌడ్,ఉపాధ్యక్షులు ఈదుల వెంకన్న,చోటు బాబా, పట్టణ అధ్యక్షులు వెంకటేష్,రోశయ్య,హనుమంతు నాయక్ కేశవులు,రాము, సైదులు,శంకర్ యాదవ్ సైదులు తదితరులు ఉన్నారు.




**ప్రజాపక్షం/ రామన్నపేట:** స్వాతంత్ర్య ఉద్యమ స్పూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నిరంకుశ చట్టాల రద్దుకై కార్మికులు తిరగబడాలని సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మె సందర్భంగా సీపీఎం, సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమ్మె కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిలాల కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఆనంద్ ఉన్నారు.

**ప్రజాపక్షం/ రామన్నపేట:** కార్మిక హక్కులను హరించే విధంగా ఉన్న జీవోలను రద్దు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా, ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె నరసింహాలు అన్నారు. బుధవారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో బైక్ ర్యాలి నిర్వహించి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు శివరాత్రి సమ్మయ్య, బత్తుల సత్తయ్య, కళశ్రీం రామచందర్, ఎర్ర రమేష్, రచ్చ యాదగిరి, కందుకూరి దుర్యోధన్, పెండెం నరసింహా, ఉట్కూరి కృష్ణ, సీహెచ్.మల్లేశం, తోటకూరి అంజయ్య, మోటె నగేష్, బండ స్వామి పాల్గొన్నారు.

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు, ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హరి, కల్లు చరణ్‌రెడ్డి, రమావత్ సోమ్లు, వెంకటయ్య, ఆటో సంఘాల నాయకులు ఆదిరాల శ్రీను, పంగ శ్రీరాములు, జంగయ్య, రమావత్ బాలు, బావోజి, బోడ శంకర్ పాల్గొన్నారు.








## మంత్రి ఫ్లెక్సీకి పాలాభిషేకం


**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** ప్లాట్ల కోసం గతంలో డబ్బులు కట్టిన 90 మందికి న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇవ్వడంతో దరఖాస్తుదారులు బుధవారం పట్టణంలోని దేవరకొండ రోడ్డు లో గల వినాయక హౌసింగ్ బోర్డ్ కాలనీలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కనగల్ మాజీ జెడ్పిటిసిలు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, చిట్ల వెంకటేశంలు మాట్లాడుతూ వినాయక హౌసింగ్ బోర్డ్ కాలనీలో 15 సంవత్సరాల క్రితం ప్లాట్ల కోసం 90 మంది డబ్బులు కట్టిన డ్రాలో రాలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మురళి గౌడ్, అయితగోని కృష్ణ గౌడ్, మారగోని రామచంద్రం, వేమిరెడ్డి భూపాల్ రెడ్డి, కదిరే సైదులు,మర్రి రమేష్, వడ్డే నగేష్,బుర్రి వెంకట్ రెడ్డి,దోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ప్రతులను అందజేత



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** నల్లగొండ డీసీసీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి బుధవారం ఢిల్లీలోని నూతన ఏఐసీసీ కార్యాలయం లోని ఇందిరా భవన్ లో జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ను కలసి రాజ్యాంగ ప్రతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా స్వతంత్ర భారత దేశం ఏర్పడిందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తో పా టు అనేకమంది మేధావుల కృషితో భారత రాజ్యాంగం రూపొందించబడిందని తెలిపారు.భారత జాతీయ పతాకాన్ని, రాజ్యాంగాన్ని అంగీకరించని మనువాద శక్తులు రాజ్యాంగాన్ని అడుగడుగునా అవమానిస్తున్నారని ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, హక్కులు కల్పిస్తున్న రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సేవాసమితి ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల నుండి రాజ్యాంగ ప్రతులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** చింతకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కంభంపాటి వెంకటమ్మ తండ్రి నరందాసు మల్లయ్య దశదిన కర్మ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారి ఇంటికి వెల్లి మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం చింతకుంట్ల కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ భర్త పంది శ్రీను అనారోగ్యంతో భాదపడుతుండగా ఆయనను కూడా ఎమ్మెల్యే పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు డా.వేణుధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఊట్కూరి వెమన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాపానాయక్, శ్రీను, వెంకటయ్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృతి పవిత్రమైనది

**ప్రజాపక్షం/చండూరుః** ఉపాధ్యాయ వృతి పవిత్రమైనదని ,ప్రతి ఉపాధ్యాయుడు తన వృతి గౌవవాన్ని పెంపొందించాలని చండూరు మండల విద్యాధికారి వి.సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం చండూరు ఉన్నత పాఠశాలలో జరిగిన ఎం.నర్సింహ్మారావు స్కూల్ అసిస్టెంట్ ఆంగ్లం టీచర్ పదవి విరమణ సభలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ నర్సింహ్మారావు ఆంగ్ల భాషకు , విద్యార్థులకు గత 28 సంవత్సరాలుగా ఎనలేని సేవలు చేశారని అన్నారు. రఘుకుల తిలకా రారా ..అంటూ కోలాట నృత్యాలతో విద్యార్థులు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడి దంపతులను వేదికపైకి తీసుకొచ్చి ఘనంగా సత్కరించారు.

# అమరుల ఆశయసాధనకు పునరంకితమవుదాం : బాగం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సంక్షేమం కోసం పోరాడిన అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. త్యాగాల బాటలో నడిచి పేదల పక్షాన పని చేసిన ఐలూరి శ్రీనివాసరెడ్డి ధన్యుడు అన్నారు. వైరాలోని మధిర రోడ్డులో ఐలూరి శ్రీనివాసరెడ్డి స్మారక స్తూపాన్ని పునర్ నిర్మించగా బుధవారం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఐలూరి శ్రీనివాసరెడ్డి కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్తలా పని చేశారని, యువజన ఉద్యమంలో కూడా మధిర డివిజన్ నాయకునిగా పని చేశారన్నారు. 30 సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్‌తో మరణించిన శ్రీనివాసరెడ్డి నేటికి ప్రజల మదిలో ఉన్నారన్నారు. ఆయన కుటుంబ సభ్యులు పార్టీకి అంకితమై పని చేయడం అభినందనీయమని ముఖ్యంగా శ్రీనివాసరెడ్డి తనయుడు రాకేష్‌రెడ్డి తీరు అభినందనీయమన్నారు. పాలక వర్గాలు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజా




వ్యతిరేక విధానాలపై పోరాడటమే అమరులకు మనమిచ్చే ఘన నివాళి అని హేమంతరావు తెలిపారు. స్తూప ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు, ముతా కొండ, గారపాటి అశోక్, యాకూబ్ అలీ, అమరనేని పరశురాములు, రాకేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** వ్యవసాయాన్ని లాభసాటి చేసి రైతును రాజు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని సత్తుపల్లి శాసనసభ్యులు డా మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాలకు మంజూరైన 32 పాకెట్స్ విబిఎన్ 8 రకం మినుము, ఎల్.ఆర్.జి 52 రకంకి సంబంధించిన 16 కంది విత్తనాల ప్యాకెట్ లను 100 శాతం రాయితీపై రైతులకు ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు రుణమాఫీ, రైతుభరోసా, రైతు బీమా లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, కేవలం వరి సాగు కాకుండా



అపరాలు, ఆయిల్ ఫామ్ లాంటి పంటలు సాగు చేసి వ్యవసాయం లో లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్, ఏఓలు వై. శ్రీనివాసరావు, పి.రామ్మోహన్, ఏవిఎస్ ప్రసాద్ రాజు, ఏఈఓలు నరేష్, సాయి, వాసంతి తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్‌లో విజయవంతమైన సార్వత్రిక సమ్మె

**ప్రజాపక్షం/ బోనకల్ :** కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం దేశ వ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెబోనకల్ మండలంలో విజయవంతమైంది. సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఎఐటీయూసి, టిడిపి, కాంగ్రెస్, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్దసంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఎన్నడూలేనివిధంగా అన్ని షాపులు, హోటళ్లు పూర్తిగా బంద్ అయ్యాయి. ఖమ్మం నుండి విజయవాడకు వెళ్తున్న ఆర్టీసి బస్సులను స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్‌లో నిలిపివేసి రాస్తారోకో చేశారు. బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి పెట్టుబాడిదారీ వర్గాలకు ఉపయోగపడే చట్టాలను అమలు చేయడం తాము సహించేది లేదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక,వ్యతిరేక విధానాలకు సార్వత్రిక సమ్మె ప్రారంభం మాత్రమేనని భవిష్యత్‌లో



మరిన్ని ఉధృతమైన పోరాటాలు చేయనున్నట్లు వారు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు తమ పోరాటం వివిధ రూపాల్లో కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, బోయినపల్లి వీరబాబు, ముత్తారపు గిరి, జొన్నలగడ్డ సునీత, యంగల ఆనందరావు, రావుట్ల సత్యనారాయణ, గాలి దుర్గారావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, కార్మిక సంఘ నాయకులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవాలయం ఇఓపై దాడి సరికాదు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** భద్రాచలం దేవస్థానం ఈవో పై దాడి చేయటం సరికాదని అర్చకుల సంఘం జిల్లా నాయకులు సౌమిత్రి రమేష్ పేర్కొన్నారు. దాడిని నిరసిస్తూ నేలకొండపల్లి మండల కేంద్రంలో అర్చకులు, సిబ్బంది పలు దేవాలయాల వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం వద్ద రామదాసు విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొడవటిగంటి శివయ్య, ముడుంబ రామానుజచార్యులు, హరి, సిబ్బంది కళ్యాణి, పల్లపు శ్రీను, పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయండి

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కుల కాలరాస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని అఖిలపక్షం, కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రం ఎర్రుపాలెంలో బుధవారం సార్వత్రిక సమ్మె, ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని




రింగ్ సెంటర్ నుండి గాంధీబొమ్మ సెంటర్, రైల్వేస్టేషన్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. అనంతరం షరతులతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ ఉషాశారదకు అందించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి శ్రమను దోపిడి చేస్తుందని, కార్మిక సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కార్మికుల హక్కులను సాధించేందుకు ప్రతి కార్మికుడు కంకణం కట్టుకుని ముందుకు కొనసాగాలని, అప్పుడే ప్రభుత్వాలు కార్మిక లోకానికి తలవంచుతాయని తెలిపారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎంజిల్లా నాయకులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, కార్మిక సంఘాల యూనియన్ నాయకులు కృష్ణకుమారి, మాధవి, సంధ్యారాణి, ఈమెలమ్మ, కార్మికులు గంతాల నాగేశ్వరరావు, రవీంద్ర, గౌర్రాజు రాములు, పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని దత్తాయపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మండల విద్యాధికారి మాలతి చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు టై, బెల్ట్ డైరీలను అందజేశారు. ఈ సందర్భంగాఎంఇఓ మాలతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ విద్య విద్యార్థులకు అందుతుందని తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు స్వరూపారాణి, ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు శ్రీధర్, లక్ష్మ ణ్, సిఆర్‌పి వీరస్వామి, చందర్, శ్రీను, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొడారి సుమలత భవాని, పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యను విమర్శించే అర్హత ఎవరికి లేదు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం సరికాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి అన్నారు. మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ సొంత నిధులతో పాటు



తన నెల వేతనం తో కలుపుకొని రైతుల కోసం నిలిచిపోయిన కాల్వలు మరమ్మతులు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దాసాని సిద్దులు, నాయకులు దీగోజు నర్సింహా చారి, జన్నాయికోడే నగేష్, బత్తిని ఉప్పలయ్య గౌడ్, ఎగ్గిడి యాదగిరి, తండ శ్రీశైలం, బాషబోయిన పాపయ్య, పోతగాని మల్లేశం, ఎద్దు వెంకటేశ్వర్లు, దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేశం పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై ఆరోపణలను ఖండన

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యపై,బిఆర్ఎస్ నాయకులు కల్లూరి రామచంద్రరెడ్డి ఇష్టారీతిలో సోషల్ మీడియాలో మెసేజ్‌లు, వీడియోలు పోస్ట్ చేస్తున్నారని తుర్కపల్లి మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు వల్లపు రమేష్ మండిపడ్డారు. ఎమ్మెల్యే



బీర్ల అయిలయ్యన్ను మీ జీతం ఎవరికి ఖర్చు పెడుతున్నారు. అని కల్లూరి అడుగుతున్నారని, దీనికి ఎవరు అయితే లబ్ది పొందుతున్నారో వారు వచ్చి మీకు చెపుతారని ఆ వ్యాఖ్యలను ఖండించారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి అనేక మంది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారని, ఆడబిడ్డ పిల్లలకు ఆర్థిక సహాయం, పై చదువుల కోసం అనేక మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారని అన్నారు. గత పది సంవత్సరాలు అగ్రకుల ఎమ్మెల్యే ఉంటే ఏనాడు వారిని ప్రశ్నించలేదని, ఓబిసి నాయకుడు సేవలు చేస్తుంటే ఓర్వలేక అతనిపై అనేక రకాల ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇంకోసారి బీర్ల ఐలయ్య గారి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు.

# పలు కుటుంబాలను పరామర్శ


**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలను బుధవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు జలిగం రాజు మాతృమూర్తి ఇటీవల మరణించిన



వారి కుటుంబాన్ని, తుర్కపల్లి మండల కేంద్రంలోని రిపోర్టర్ పుట్ట ఆంజనేయులు తండ్రి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గంధమల్ల గ్రామంలో కాలుకు శస్త్రచికిత్స చేసుకున్న బిఆర్ఎస్ నాయకులు జక్కుల కిష్టయ్యను పరామర్శించారు. గంధమల్ల మాజీ ఎంపీటీసీ బొల్ల కనకలక్ష్మి, నర్సింహ(దాము)ల కుమారుని తొట్టెల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# మహిళా సంఘానికి భవనం మంజూరు చేయాలని వినతి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** సమభవాన సంఘాల సమావేశాలు జరుపుకోవడానికి మహిళా సంఘం భవనాన్ని మంజూరు చేయాలని మహిళ సంఘాల వీబీకేలు ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందచేశారు. కొమ్మాయిగూడెం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే వీరేశంను వారు కలిసి విన్నవించారు.



ఈ సందర్భంగా వీబీకేఈలు ఎర్ర స్వప్న, వీరమల్లపద్మ, గురిజాల సునీత, సురేఖలు మాట్లాడుతూ మహిళా సంఘాలు మీటింగ్‌లు జరుపుకోవడానికి, బుక్స్, ఇతర సామాగ్రి భద్రపరుచుకునేందుకు భవనం మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భవనాన్ని మంజూరు చేయిస్తానని హామి ఇచ్చారని, తమ గ్రామ పెద్ద మారేపల్లి మల్లారెడ్డి భవం నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. పలువురు వీబీకేలు పాల్గొన్నారు.